:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (29.01.2021)

01. పల్లవి : అవధరించగదయ్యా అన్ని రసములు నీవు ।
తివురుచు నబ్బెనిదె తేనె మోవి రసము ॥ ॥ అవధరించ ॥

02. చరణం : చెలియ చక్కదనాన శృంగార రసము ।
వెలయ బొమ జంకెనల వీర రసము ।
కలయు రతి కాంక్షలను కరుణా రసము ।
అలరు మై పులకలను అద్భుత రసంబు ॥ ॥ అవధరించ ॥

03. చరణం : తరుణి సరసములను తగు హాస్య రసము ।
పరుషంపు విరహాన భయ రసంబు ।
బెరయు నిబ్బరములను భీభత్సరసము ।
గరిమ మరుయుద్ధాన ఘన రౌద్ర రసము ॥ ॥ అవధరించ ॥

04. చరణం : వనిత ఆనందముల వడి శాంత రసము ।
ననుపు మంతనములను నవ రసములు ।
యెనలేని శ్రీ వేంకటేశ నీతో కూడి ।
దినదిన వినోదాల తిరమాయ రసము ॥ ॥ అవధరించ ॥

\- - -